చుక్కాపూర్‌లో భక్తుల సందడి

మాచారెడ్డి, ఆగస్టు 4 : మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని ఒడి బియ్యం, పట్టె నామాలు, వెండి కోరమీసాలు, కండ్లు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

మొక్కలను నాటి

పర్యావరణాన్ని కాపాడాలి

కామారెడ్డి, ఆగస్టు 4: మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలని బల్దియా చైర్‌పర్సన్ ఇందుప్రియ అన్నారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి ఆరో వార్డులో సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వన మహోత్సవంలో ఆమె పాల్గొని మొక్కను నాటారు. ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలని, బావి తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని ఆమె సూచించారు. బల్దియా వైస్ చైర్‌పర్సన్ ఉరుదొండ వనిత, కౌన్సిలర్ రూపారవి, శివకృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేయాలని తీర్మానం

రామారెడ్డి, ఆగస్టు 4: పేదవారికి సాయం చేయాలని వైశ్యులు తీర్మానించారు. ఫ్రెండ్‌షిప్ డే సందర్భంగా రామారెడ్డిలోని వైశ్య భవనంలో ఆదివారం వారు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్‌షిప్ బాండ్‌లు కట్టుకున్నారు. తమకు తోచిన విధంగా సహాయం చేయాలని నిర్ణయించుకున్నామని పడిగెల శ్రీనివాస్ గుప్తా తెలిపారు.

కాశీగుండంలో శ్రావణమాస ఉత్సవాలు

పురాతన కాశీగుండం ఆలయం

నేటి నుంచి ప్రత్యేక పూజలు

డోంగ్లీ, ఆగస్టు 4: జుక్కల్ మండలంలోని కౌలాస్ గ్రామ శివారులో ఉన్న కాశీగుండంలో శ్రావణ మాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. దట్టమైన అడవిలో ఉన్న ఈ శివాలయానికి వెళ్లడానికి భక్తులు భయపడేవారు. కానీ గ్రామస్తులు అక్కడికి రోడ్డు, విద్యుత్ సౌకర్యాలను కల్పిస్తున్నారు. దీంతో పురాతన కాలం నుంచి మహిమ కలిగిన ఈ ఆలయానికి భక్తుల తాకిడి క్రమంగా పెరుగుతున్నది. 5వ తేదీ నుంచి శ్రావణమాసం సందర్భంగా రామ్‌రావు మహరాజ్ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, రుద్ర పూజా, సప్తాహం నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రామ్‌రావు మహరాజ్ తెలిపారు.

మహాదేవుని గుట్టపై..

గాంధారి, ఆగస్టు 4: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని మహాదేవుని గుట్టపై ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు సద్గురు ధర్మభూషణ్ మహరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా ప్రతి సోమవారం గుడిమెట్ గుట్టపై ఉన్న మహాదేవుని ఆలయంలో పూజలతో పాటు భక్తి ప్రవచనాల కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బుగ్గరామలింగేశ్వరాలయంలో..

రామారెడ్డి, ఆగస్టు 4: మండలంలోని మద్దికుంట అటవీ ప్రాంతంలో ఉన్న బుగ్గ రామలింగేశ్వరాలయంలో సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని ఆలయ పూజారి ప్రభుస్వామి ఆదివారం తెలిపారు. రుద్రాభిషేకంతో కార్యక్రమాలు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు కావాలని కోరారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

రామారెడ్డి, ఆగస్టు 4: మండలంలోని రెడ్డిపేట్ గ్రామ ఊరచెరువులో వ్యక్తి మృతదేహం ఆదివారం లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వయస్సు 30-40 సంవత్సరాల మధ్య ఉంటుందని, బ్లూ కలర్ షర్ట్ ధరించి ఉన్నాడని పేర్కొన్నారు. మృతదేహాన్ని కామారెడ్డి ఏరియా దవాఖాన మార్చురీకి తరలించాలని, వివరాలు తెలిసిన వారు రామారెడ్డి ఎస్సై సెల్ నంబర్ 8712686152కు సమాచారం అందించాలని తెలిపారు.

దాడి చేసిన వ్యక్తులపై ఫిర్యాదు

నస్రుల్లాబాద్, ఆగస్టు 4: మండల కేంద్రంలోని ఓ హోటల్‌లో పనిచేసే బన్నీపై దాడిచేసిన ఐదుగురిపై ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపారు. బన్నీ బైక్‌పై వెళ్తుండగా.. బీర్కూర్‌కు చెందిన సతీశ్, నవీన్, అనీల్ మద్యం మత్తులో అతడిపై దాడిచేశారు. విషయాన్ని బన్నీ హోటల్ యజమాని పుల్లారావుకు తెలిపాడు. అతడు వారితో మాట్లాడగా.. ఐదుగురు కలిసి దాడిచేశారు. దీంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

ముగిసిన యోగా శిక్షణ శిబిరం

శిబిరంలో పాల్గొన్న టీచర్లు

కామారెడ్డి, ఆగస్టు 4 : జిల్లా కేంద్రంలోని యోగా మందిర్ ట్రస్ట్ చైర్మన్ బాలకృష్ణ జన్మనదినం సందర్భంగా 25 రోజులుగా కొనసాగుతున్న యోగా శిక్షణ శిబిరం ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్మికశాఖ అసిస్టెంట్ కమిషనర్ కోటేశ్వర్‌రావు హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా కామారెడ్డి జిల్లా యోగా భవన్‌లో ప్రత్యేక యోగా తరగతులు నిర్వహిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. శిబిరంలో 63 మంది శిక్షణ పొందగా.. భారత్ స్వాభిమాన్ హరిద్వార్ ద్వారా ధ్రువీకరణ ప్రతాలను అందజేశారు. కార్యక్రమంలో యోగా డైరెక్టర్ రాంరెడ్డి, శిక్షకులు అనిల్ రెడ్డి, గురు చరణం, బాలరాజు, లక్ష్మీరాజం, గంగారెడ్డి, రఘుకుమార్, గంగాప్రసాద్, రమేశ్ కుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘం మండల కార్యవర్గం ఎన్నిక

నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న మాజీ అధ్యక్షుడు

నాగిరెడ్డిపేట, ఆగస్టు 4: ముదిరాజ్ సంఘం మండల కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం మాజీ అధ్యక్షుడు గంపల వెంకన్న తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడిగా గంపల వెంకన్న, మండల అధ్యక్షుడిగా చుక్క బాలయ్య, ఉపాధ్యక్షులుగా బోయిని కృష్ణ, బైండ్ల నర్సింహులు, తిమ్మాయిపల్లి భూమయ్య, జక్కుల బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా సత్యబోయిన నారాయణ, కార్యదర్శి బాసారం గోపాల్, కోశాధికారిగా జోడు సాయిలు, సలహాదారులుగా గుల్ల నారాయణ, ఎంబరి పోచయ్య, పేరుపల్లి శ్యాంరావు, సుంకె సాయిలు, బేస్త సత్యం, బాలరాజు, కిషన్, బాలు ఎన్నికయ్యారన్నారు. సమావేశంలో ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం

లింగంపేటకు చేరుకున్న హైదరాబాదీల సైకిల్‌యాత్ర

లింగంపేటలో హైదరాబాద్ నుంచి సైకిల్‌పై వచ్చిన యాత్రికులు

లింగంపేట, ఆగస్టు 4: ఆరోగ్యంగా ఉండడానికి సైక్లింగ్ దోహదపడుతుందని సైకిల్ యాత్ర చేపడుతున్న హైదరాబాదీలు వెల్లడించారు. హైదరాబాద్‌లో ఆదివారం ఉదయం ప్రారంభించిన సైకిల్ యాత్ర లింగంపేటకు మధ్యాహ్నం చేరుకున్నది. హైదరాబాద్ నగరంలోని కొంపల్లిలో ఉన్న సెయింట్ మాటిన్ ఇంజినీరింగ్ కాలేజీ వద్ద ఆదివారం ఉదయం 20 మందితో సైకిల్ యాత్ర ప్రారంభించినట్లు శంకర్, సత్యనారాయణ, హర్ష తెలిపారు. హైదరాబాద్ నుంచి బయల్దేరిన వీరు మెదక్, ఎల్లారెడ్డి మీదుగా లింగంపేటకు చేరుకున్నారు. కామారెడ్డి నుంచి తిరిగి హైదరాబాద్‌కు సాయంత్రం వరకు చేరుకుంటామని చెప్పారు. 20 గంటల్లో 300 కిలో మీటర్లు ప్రయాణం చేయడం లక్ష్యంగా సైకిల్ యాత్ర చేపట్టామన్నారు. సైక్లింగ్ ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందనే సందేశం ఇవ్వడానికి ఈ యాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు.

నేటితో రైతుబీమా దరఖాస్తులకు గడువు ముగింపు

గాంధారి, ఆగస్టు 4: రైతు బీమా దరఖాస్తుల స్వీకరణకు సోమవారంతో గడువు ముగుస్తుందని మండల వ్యవసాయాధికారి నరేశ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 28వ తేదీ వరకు భూములు కొనుగోలు చేసి ధరణి పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులతోపాటు ఇప్పటివరకు బీమా కోసం దరఖాస్తు చేసుకోని వారు కూడా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేయాలి

అసోసియేషన్ బాధ్యులను సన్మానించిన ఫొటోగ్రాఫర్లు

బాన్సువాడ/ బాన్సువాడ టౌన్, ఆగస్టు 4: ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని అసోసియేషన్ బాన్సువాడ మండల గౌరవ అధ్యక్షుడు గంగాధర్ అన్నారు. రాష్ట్ర బాధ్యుల ఆధ్వర్యంలో బాన్సువాడ మండల సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫొటోగ్రఫీ కుటుంబ భరోసాలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా అధ్యక్షుడు ఆసం శ్రీనివాస్ సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నవీన్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రభు, జిల్లా ప్రధాన కార్యదర్శి హరాలే సురేశ్, కోశాధికారి భూపాల్ రెడ్డి నూతన కమిటీని సన్మానించారు. సమావేశంలో అధ్యక్షుడు గోవర్ధన్, కార్యదర్శి చంద్రశేఖర్, కోశాధికారి వెంకటేశ్, ఉపాధ్యక్షులు ఫయాజుద్దీన్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో బ్రాహ్మణ వికాస పరిషత్ సమావేశం

సమావేశంలో పాల్గొన్న బ్రాహ్మణులు

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 4: పట్టణంలో బ్రాహ్మణ వికాస పరిషత్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఇటీవల జిల్లా కార్యవర్గాన్ని ఏర్పాటుచేయగా.. డివిజన్ల వారీగా సమావేశాలను నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ వికాస పరిషత్ సభ్యులు తెలిపారు. సమావేశంలో బ్రాహ్మణుల సమస్యలు, వారి పరిష్కారం, పరిషత్ అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో బ్రాహ్మణ వికాస పరిషత్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసశర్మ, ఉపాధ్యక్షుడు కొండంబొట్ల రాజేశ్వర శర్మ, మహిళా ఉపాధ్యక్షురాళ్లు అరుంధతి, సునీత, జిల్లా ప్రధాన కార్యదర్శి సతీశ్‌కుమార్, కోశాధికారి నవీన్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శి, ఎల్లారెడ్డి బ్రాహ్మణ వికాస పరిషత్ అధ్యక్షుడు జోషి శ్రీధర్‌శర్మ, సభ్యులు ప్రణయ్‌జోషి, ఆకాశ్‌శర్మ, భీంరావు పంతులు, చంద్రశేఖర్, ముత్యాల లక్ష్మణ్‌రావు, శంకర్‌రావు, లింగంపేట, నాగిరెడ్డిపేట మండలాల సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ

బోనాలను ఊరేగిస్తున్న బిచ్కుంద గ్రామస్తులు

బిచ్కుంద, ఆగస్టు 4: బిచ్కుంద అయ్యప్ప ఆలయంలో ఆదివారం బోనాల పండుగను నిర్వహించారు. అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పండుగలో భాగంగా స్థానిక గణేశ్ మందిరం నుంచి డప్పుచప్పుళ్ల మధ్య మలికాపురోత్తమ విగ్రహంతోపాటు బోనాలను ఊరేగించారు. అయ్యప్ప ఆలయం వద్ద బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి గజానన్ పంతులు, అయ్యప్ప సేవా ట్రస్ట్ అధ్యక్షుడు అస్పత్‌వార్ అశోక్, ప్రేమ్‌కుమార్, వెంకటరమణ, కప్ప గణేశ్, నౌషా నాయక్, బస్వరాజ్ పటేల్, సాయినాథ్ గొండ, చిల్లెల శ్రీనివాస్, విఠల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

అసోసియేషన్ బాధ్యులను సన్మానించిన ఫొటోగ్రాఫర్లు

పోచారం ప్రాజెక్టుకు వెళ్తేందుకు చేపడుతున్న రోడ్డు వెడల్పు పనులు

పోచారం ప్రాజెక్టుకు వెళ్లే రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

నాగిరెడ్డిపేట, ఆగస్టు 4: మండలంలోని పోచారం ప్రాజెక్టు వెళ్లే దారి విస్తరణ పనులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ప్రధాన రహదారి నుంచి ప్రాజెక్టు వరకు అర కిలోమీటర్ దూరం వరకు మట్టి రోడ్డు విస్తరణ చేస్తున్నట్లు నీటి పారుదలశాఖ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. రూ.9.90 లక్షల నిధులతో పనులు చేపడ్తున్నామన్నారు. మట్టి రోడ్డు విస్తరణ పనులతో పాటు రెండు చోట్ల గుట్టపై నుంచి నీరు దిగువకు వెళ్లేందుకు కల్వర్టులు నిర్మించనున్నట్లు చెప్పారు. పనులు నిర్నాణ్యతతో చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయనవెంట నాయకులు ఆకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఏముల కిరణ్, కాంట్రాక్టర్ లక్ష్మణ్, నీటి పారుదల శాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సిబ్బంది ఉన్నారు.

గుంతలు పూడ్చండి సారూ..!

బిచ్కుంద బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు

బిచ్కుంద, ఆగస్టు 4: వరుసగా కురుస్తున్న వర్షాలతో బిచ్కుందలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కుమ్మరి గుడి వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. రోడ్డుపై నీరు ఉండడంతో ఎక్కడ గుంత ఉన్నదో తెలియక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల రాత్రి ఓ బైకు గుంతలో పడడంతో బైకుపై ఉన్న జంటకు గాయాలయ్యాయి. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఇదే దారి వెంట ప్రయాణిస్తున్నా.. వారికి ఈ గుంతలు కనిపించడం లేదా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా గుంతలను పూడ్చివేయించి, ప్రమాదాలు జరుగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

విద్యుత్ పరికరాల పరిశీలన

నస్రుల్లాబాద్, ఆగస్టు 4: మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులు చేపడుతున్నారు. ఇందులో భాగంగా రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు, ఇతర విద్యుత్ పరికరాలు తీసుకువచ్చారు. వాటిని ట్రాన్స్‌కో ఏడీఈ కళ్యాణ్‌చక్రవర్తి ఆదివారం పరిశీలించారు. పరికరాల నాణ్యతను తనిఖీచేసి క్లియరెన్స్ సర్టిఫికెట్ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

సీసీ రోడ్డును నిర్మించండి

ఎల్లారెడ్డి, ఆగస్టు 4: పట్టణంలోని కళ్యాణి బేస్ ప్రాంతంలో సీసీ రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. పట్టణంలోని చాలా ప్రాంతాల్లో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తున్న అధికారులు.. తమ ప్రాంతంలో మాత్రం నిర్మించకపోవడంతో అసౌకర్యంగా ఉన్నదని పేర్కొన్నారు. మున్సిపాలిటీ నిధులతో తమ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

అటు వెలవెల.. ఇటు కళకళ

నీరులేక వెలవెలబోతున్న ఏమునికుంట

నీటితో కళకళలాడుతున్న లింగంపేట ఊరచెరువు

నాగిరెడ్డిపేట/లింగంపేట, అగస్టు 4: నాగిరెడ్డిపేట మండలంలోని ఏమునికుంట వెలవెలబోతున్నది. మరోవైపు లింగంపేట ఊరచెరువు కళకళలాడుతున్నది. ఒకవైపు వర్షాలు లేక నాగిరెడ్డిపేట మండలంలో చెరువులు, కుంటలు బోసిపోతున్నాయి. లింగంపేట మండలంలో కొద్ది మొత్తంలో నీరు చేరింది.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 4: ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీవో ప్రకాశ్ ప్రజలకు సూచించారు. మండలంలోని దావల్‌మల్కపల్లి గ్రామంలో ఆదివారం ఇంటింటికీ తిరుగుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. భోజనం చేసే సమయంలో ప్రతిఒక్కరూ తప్పకుండా చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఆయనతోపాటు పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామస్తులు తదితరులున్నారు.

బీజేపీ మహిళా మోర్చా కార్యవర్గం ఎన్నిక

భిక్కనూరు, ఆగస్టు 4: బీజేపీ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలిగా మాలె లక్ష్మి నియమితులయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార ఆదేశాలతో ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి సూచనల మేరకు మహిళామోర్చా మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాళ్లుగా అహ్మదీబేగం, నాగర్తి శిరీష, రాజేశ్వరి, బాలనర్సవ్వ, ప్రధాన కార్యదర్శిగా శ్వేతతోపాటు మిగితా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేశ్ తెలిపారు.

అడవిని తలపిస్తున్న ఇరిగేషన్ ఆఫీసు

నాగిరెడ్డిపేట, ఆగస్టు 4: మండల కేంద్రంలోని పోచారం నీటిపారుదలశాఖ కార్యాలయ పరిసరాలు పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగి అడవిని తలపిస్తున్నాయి. పది మందికి పైగా సిబ్బంది పనిచేసే ఈ కార్యాలయం.. కనీసం శుభ్ర పరుచుకోలేని దుస్థితిలో ఉన్నది. అధికారులు స్పందించి కార్యాలయ పరిసరాలు శుభ్రం చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలు

నాగన్నబావి వద్ద కొనసాగుతున్న అభివృద్ధి పనులు

నాగన్నబావి వద్ద చేపడుతున్న పనులు

లింగంపేట, ఆగస్టు 4: మండల కేంద్రంలోని నాగన్న బావి వద్ద అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. పురాతన కట్టడమైన నాగన్న బావిని అభివృద్ధి చేయడానికి ఇన్ఫోసిస్ సంస్థ వైస్ చైర్మన్ కల్పనా రమేశ్ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు. శిథిల దశకు చేరిన నాగన్న బావికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేపట్టారు. బావి పరిసరాలను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అధికారులు తుది మెరుగులు దిద్దుతున్నారు. బావి చుట్టూ కాలినడక మార్గంతోపాటు చుట్టూ కంచె ఏర్పాటు చేయించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పంచాయతీ రాజ్ అధికారులను ఇటీవల ఆదేశించారు. బావి చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆహ్లాదాన్ని పంచడానికి మొక్కలు నాటాలన్నారు. కలెక్టర్ తరచుగా నాగన్న బావిని సందర్శిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ నెల 15వ తేదీలోగా నాగన్న బావి వద్ద అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు త్వరితగతిన పనులు చేపడుతున్నారు.

ప్రమోషన్ పొందిన టీచర్లకు సన్మానం

సన్మానం పొందిన టీచర్లతో బల్దియా చైర్‌పర్సన్ ఇందుప్రియ

కామారెడ్డి, ఆగస్టు 4 : కామారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులకు జిల్లా కేంద్రంలో ఆదివారం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ హాజరై ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడు కొండల వెంకట్, ఎంఈవో ఎల్లయ్య, 37వ వార్డు కౌన్సిలర్ శివ కృష్ణమూర్తి, ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్, ఉపాధ్యక్షుడు సంగయ్య, రాజు, సత్యం, లింగం తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, MOHAMMED JAWEED R/o. H.No.9-20-279, Malapally, Nizamabad. Now I have change my name / Surname as MOHAMMED JAVEED
NTZ-340220

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325783

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కామారెడ్డి, బాన్సువాడలో నిర్వహించిన నియోప్రగతి, వివేకానంద పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు

అ'పూర్వ' సమ్మేళనం

జిల్లా కేంద్రంలోని నియోప్రగతి హైస్కూల్‌లో పదో తరగతి (1998-99 బ్యాచ్) విద్యార్థులు స్థానిక ఓ హోటల్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 ఏండ్ల తర్వాత కలుసుకొని పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

భిక్కనూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1993-94 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు స్థానిక ఎస్‌వీ గార్డెన్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమకు చదువు చెప్పిన గురువులను శాలువతో ఘనంగా సన్మానించారు.

బాన్సువాడలోని వివేకానంద పాఠశాలలో 1993-2000 విద్యా సంవత్సరం వరకు చదువుకున్న విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

-కామారెడ్డి/ భిక్కనూరు/ బాన్సువాడ, ఆగస్టు 4

భిక్కనూరులో సమావేశమైన జడ్పీహెచ్ఎస్ 1993-94 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు

సొంత డబ్బుతో గడ్డిమందు పిచికారీ

గడ్డిమందును పిచికారీ చేస్తున్న శివరాజు

గాంధారి, ఆగస్టు 4: సర్పంచుల పదవీ కాలం ముగియడంతోపాటు గ్రామ పంచాయతీల్లో నిధుల కొరత ఏర్పడింది. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు పడకేశాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఆయా గ్రామాల్లోని డ్రైనేజీలు, రోడ్ల పక్కన గడ్డి పెరిగింది. దీంతో దోమలు పెరిగాయి. మండలంలోని సీతాయిపల్లికి చెందిన యువకుడు శివరాజు గ్రామస్తుల ఇబ్బందులను అర్థం చేసుకున్నాడు. తన సొంత ఖర్చుతో గ్రామంలో ఆదివారం గడ్డిమందును పిచికారీ చేశాడు. ఈ సందర్భంగా అతడిని పలువురు గ్రామస్తులు అభినందించారు.